
సాక్షి బాపట్ల

ఆదివారం । 16 । ఫిబ్రవరి । 2025



రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

వేటపాలెం: అనుమతులు లేకుండా పందిళ్లపల్లి వైపు నుంచి బైపాస్ మీదుగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్టేషన్‌కి తరలించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 539.70 అడుగుల వద్ద ఉంది. కుడి కాలువకు 9,500 క్యూసెక్కులు విడుదలవుతోంది.

అభయాంజనేయ స్వామి వార్షిక మహోత్సవం



చాగంటివారిపాలెం (ముప్పాళ్ల): సత్తెనపల్లి–నరసరావుపేట ప్రధాన రహదారిపై చాగంటివారి పాలెం గ్రామం వద్ద ఉన్న అభయాంజనేయస్వామి 6వ వార్షిక మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది.

కొరిశపాడు పనుల్లో వేగం పెంచండి

అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

బాపట్ల: కొరిశపాడు రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. ఎర్రం చిన్నపోల్ రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి శనివారం అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు వంద శాతం పనులు పూర్తి అయినందున 1వ డివిజన్ ప్రధాన కార్యాలయాన్ని ఒంగోలు నుంచి బాపట్లకు తరలించేందుకు ప్రతిపాదన తయారు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ నుంచి 1.33 టీఎంసీలతో బాపట్లలో 20 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఏర్పాటు చేయనున్న కొరిశపాడు రిజర్వాయర్ పనులను మ్యాప్ ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీహరి వివరించారు. రిజర్వాయర్‌లో మిగిలిన పనులను పూర్తి చేయడానికి అవసరమైన భూసేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా ప్రతిపాదన తయారు చేయాలని పేర్కొన్నారు. ఎల్ ఏ స్థాయిలో ఉన్న పనులను అవార్డు స్థాయికి తీసుకురావాలని సూచించారు. పెద్దూరు, తూర్పుపాలెం స్ట్రక్చర్‌కు నిధులకు సంబంధించి ప్రతిపాదనలను తయారు చేయాలన్నారు. రిజర్వాయర్‌కి సంబంధించి సర్వే వివరాలపై ఆరా తీశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు అవసరమైన రికార్డుల విషయంలో కొరిశపాడు తహసీల్దార్లు సహకరించాలని ఆయన ఆదేశించారు. రిజర్వాయర్ పూర్తికి ఎల్ ఏ, ఆర్ అండ్ ఆర్, పనులను కావాల్సిన నిధులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయజ్యోతిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, చీరాల వాటర్ రీసోర్స్ డిప్యూటీ ఇంజినీర్ సుజాత, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తదితరులు

ఆహ్లాదకర వాతావరణం అందరి బాధ్యత

రేపటి తరాల కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రజలకు పిలుపు ఇచ్చారు. శనివారం స్థానిక బాపట్ల పట్టణంలో 32వ వార్డు చంగల్‌రావుతోట తోటలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని, అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండేలా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలు వ్యర్థ పదార్థాలను మూడు రకాల డస్ట్ బిన్లలో వేయాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం మానవజాతి మనుగడకు పెను ప్రమాదకరమని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన సూచించారు. 32వ వార్డు చంగల్‌రాయుడు తోటలో చెత్త నుంచి తయారైన ఎరువుతో పూల మొక్కలు, పండ్ల తోటలను సాగు చేస్తున్న పుష్ప అనే మహిళ గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఆమెను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

కుందేరు ఆక్రమణలను నివారించాలి

కుందేరు వాగు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో రెవెన్యూ, డ్రైనేజ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాగుకు సంబంధించి సమగ్ర సర్వే రిపోర్ట్ రూపొందించాలని ఆదేశించారు. వాగు విస్తరణ, రెండువైపులా కాలువలు నిర్మించడానికి డీపీఆర్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. బాపట్ల ఆర్‌డీవో గ్లోరియా, చీరాల ఆర్‌డీవో చంద్రశేఖర్ నాయుడు, డ్రైనేజ్ శాఖ ఇంజినీర్ సుబ్బారావు, బాపట్ల తహసీల్దార్ సలీమా, చీరాల తహసీల్దార్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత ఎంతో ముఖ్యం

బాపట్ల: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సందర్భంగా రోడ్డు భద్రత నిబంధనలపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అభినందించారు. స్థానిక బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో రవాణా శాఖ నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలకు ధ్రువీకరణపత్రాలు, మెమెంటోలను శనివారం ఆయన అందజేశారు. జిల్లా రవాణాశాఖాధికారి టి.కె. పరంధామరెడ్డి మాట్లాడుతూ పోటీల్లో పి.శ్రీవల్లి (8వ తరగతి) మొదటి, జె.షణ్ముఖ ప్రియ (9వ తరగతి) రెండో, టి.సన్నిధి (6 వ తరగతి) మూడో, ఎస్. మాధురి (7వ తరగతి), పి.వర్షిక (5వ తరగతి) కన్సోలేషన్ బహుమతులు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంవీఐ ఎస్. ప్రసన్న కుమారి, ఏఎంవీఐ పి. అంకమ్మరావు, రోడ్డు సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ ఎ. నరేంద్ర కుమార్, ఉపాధ్యాయురాలు జి.హేమలత తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో తిరునాళ్లకు ఏర్పాట్లు



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డీవో రామలక్ష్మి

అధికారులకు రేపల్లె ఆర్‌డీవో సూచన

అమర్తలూరు (వేమూరు): అధికారులందరూ సమన్వయంతో పని చేసి శివరాత్రి తిరునాళ్లను విజయవంతం చేయాలని రేపల్లె ఆర్‌డీవో రామలక్ష్మి తెలిపారు. అమర్తలూరు మండలంలోని గోవాడ గ్రామంలో బాల కోటేశ్వర స్వామి దేవస్థానంలో వివిధ శాఖల అధికారులతో రెండో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేదీన శివరాత్రి తిరునాళ్ల ఉంటుందని గుర్తుచేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులపై ఆరా తీశారు. తెనాలి, రేపల్లె, బాపట్ల, పొన్నూరు డిపోల నుంచి 30 బస్సులు ఏర్పాటు చేస్తామని ఆర్టీసీ అధికారులు వివరించారు. ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం ఆటోలను దేవస్థానం వరకు రానీయొద్దని ఆర్టీసీ అధికారులు ఈ సందర్భంగా కోరారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటి సౌకర్యంపై దృష్టి పెట్టాలని ఆర్డీవో అన్నారు. సీసీ కెమెరాలు, టాయిలెట్స్ ఏర్పాటుకు సూచనలు చేశారు. దర్శనం కల్పించే విషయంలో సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. 26వ తేదీన రాత్రి ప్రభల ఊరేగింపులు ఉంటాయని, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంచాయతీ అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని చెప్పారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. తిరునాళ్ల ఐదు రోజులపాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి వేడుకను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రాపర్ల నరేంద్ర, ఎండోమెంట్ అధికారి అనుపమ, రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరరావు, తహసీల్దారు నెహ్రూబాబు, దేవస్థానం ఈవో అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీహరి.. ఆయనే మరి!

నాటక రంగానికి ఎందరో మహనీయులను అందించిన అద్దంకి గడ్డపై స్త్రీ పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారాయన. ఏడు పదుల వయస్సులో కూడా అతివ పాత్రలకు ప్రాణం పోస్తున్నారు. చింతామణి నాటకంలోని శ్రీహరి పాత్రకు పేటెంటుగా.. అభినవ శ్రీహరిగా బిరుదు పొందారు నటుడు అద్దంకి నాగేశ్వరరావు.

- చింతామణి నాటకంలో శ్రీహరి స్త్రీపాత్రలో 3 వేల ప్రదర్శనలు
- అతివ పాత్రకు జీవం పోసిన నటుడు అద్దంకి నాగేశ్వరరావు
- నేడు పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల కళాపురస్కారం ప్రదానం



చింతామణి నాటకంలో సుబ్బిశెట్టితో శ్రీహరి పాత్రధారి నాగేశ్వరరావు

అద్దంకి రూరల్: అద్దంకి నాగేశ్వరరావు చింతామణి నాటకంలో కీలక స్త్రీ పాత్ర అయిన శ్రీహరిగా ఒదిగిపోయి జీవం పోశారు. హాస్య ప్రధానమైన సుబ్బిశెట్టి పాత్రకు దీటుగా చలోక్తులు, హావభావాలతో శ్రీహరి పాత్ర నాగేశ్వరరావే ధరించాలన్నంతగా పేరు తెచ్చుకున్నారు. ఆ పాత్రకు సంబంధించిన మేకప్, వస్త్రధారణ అంతా స్వయంగా ఆయన చూసుకుంటారు. స్టేజీపై ఒక్కసారి స్త్రీ పాత్రలో నాగేశ్వరరావును చూసిన వారు.. మేకప్ తీసిన తర్వాతే ఆయన్ను గుర్తుపడతారంటే అతిశయోక్తి కాదు. ఆ రోజుల్లో నాగేశ్వరరావు అసలు స్త్రీయా,పురుషుడేనా.. అని పందేలు కూడా కాసేవారంట! 'సత్యహరిశ్చంద్ర'లో కేశవుడు, నక్షత్రకుడు, తిరుపతమ్మ మహత్యంలో వెంకమాంబ, శ్రీకృష్ణ రాయబారంలో ద్రోణుడు, రామాంజనేయ యుద్ధంలో సుగ్రీవుడు, విశ్వామిత్రుడు, సాయిబాబా మహత్యంలో సాయిబాబా వంటి ఎన్నో పాత్రలు ధరించారాయన. చింతామణి నాటకంలోని శ్రీహరి పాత్రలోనే 3 వేలకుపైగా ప్రదర్శనలు ఇవ్వడం విశేషం.

బాలనటుడిగా రంగ ప్రవేశం

చిన్నతనంలో తండ్రి ప్రోత్సాహంతో బండారు రామారావు చక్రం తిప్పిన హరిశ్చంద్ర నాటకంలో లోహితాసుడు పాత్ర ధరించి 8 సంవత్సరాలకే నాగేశ్వరరావు నాటక రంగ ప్రవేశం చేశారు. బండారు రామారావు స్వయంగా అభ్యాసం చేయించారు. తపనతో ఆయన కూడా మెలకువలు నేర్చుకున్నారు. నాటక రంగ ఉద్దండులుగా పేరుగాంచిన పుట్టంరాజు శంకరరావు, బండారు రామారావు, అద్దంకి మాణిక్యాలరావు మార్గదర్శకత్వంలో వారి సరసన నిలిచి శెభాష్ అనిపించుకున్నారు నాగేశ్వరరావు. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, తమిళనాడులో తెలుగు వారున్న ప్రతి చోటా ప్రదర్శనలు ఇచ్చారు.

పలు బిరుదులు, ప్రశంసలు

సత్తెనపల్లి సమతా ఆర్ట్ వారు నటబ్రహ్మ, నందమూరి కళాపరిషత్తు నుంచి అభినవ శ్రీహరి, ఒంగోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ నుంచి నట చక్రవర్తి బిరుదులను నాగేశ్వరరావు పొందారు. అనేక స్వచ్ఛంద సంస్థల వారు సత్కారాలు చేశారు. ఈ నెల 16న అద్దంకిలో పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల కళాపురస్కారాన్ని అందుకోనున్నారు.

ప్రభుత్వం అండగా ఉండాలి



నాటక రంగానికి ఆదరణ కరవైంది. కళాకారులంతా పేదవారే. ప్రభుత్వ పరంగా సహాయం అందించాలి. ఇది ఒక ప్రయోజనకరమైన కళ. దీనిని వాహకంగా తీసుకుని నాటకంలో మార్పుచేర్పులు చేసుకుని అంతరించి పోతున్న రంగానికి మెరుగులు దిద్దే కళాకారులు ప్రస్తుతం అవసరం. నాటక రంగానికి పూర్వ వైభవం రావాలి. సంపాదనపై ఆశ పడి ఎవరూ నాటక రంగానికి రావద్దు.

– అద్దంకి నాగేశ్వరరావు

జిల్లా పరిశ్రమల అధికారి వీవీ సురేంద్ర సస్పెన్షన్

బాపట్ల: జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ వి.వి. సురేంద్ర విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జరుగుతున్న సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సర్వేపై అధికారులను తప్పుదోవ పట్టించినందుకు ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ చెప్పారు.

నేత్ర పర్వంగా భావనాఋషి కల్యాణం

మంగళగిరి టౌన్: మంగళగిరిలోని నాంచారమ్మ చెరువు ప్రాంగణంలో శ్రీ భద్రావతి సమేత భావనాఋషి కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. సాయంత్రం స్వామివార్ల పులి వాహనంపై గ్రామోత్సవం జరిగింది. కల్యాణాన్ని పురస్కరించుకుని రాజీవ్ సెంటర్‌లో పలు సాంస్కృతిక కార్యక్రమాలను సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

● రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

చీరాల రూరల్: గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం రైల్వే స్టేషన్ వద్ద చోటు చేసుకుంది. జీఆర్పీ ఎస్ఐ సీహెచ్ కొండయ్య తెలిపిన వివరాలు.. మృతుని వయస్సు సుమారు 55 ఏళ్లు ఉండవచ్చునని తెలిపారు. వివరాలకు 9440627646 సంప్రదించాలని కోరారు.

అగ్రి క్లినిక్స్‌తో వ్యవసాయ పట్టభద్రులకు ఉపాధి

జిల్లా వ్యవసాయాధికారి రామకృష్ణ



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి

బాపట్ల: నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్న వ్యవసాయ పట్టభద్రులకు అగ్రి క్లినిక్స్ అండ్ అగ్రి బిజినెస్ సెంటర్ పథకం ఆశాకిరణం వంటిదని బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ పేర్కొన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో నాబార్డు ఆధ్వర్యంలో శనివారం వర్క్ షాప్ నిర్వహించారు. ఆయన డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయ డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉద్యోగాన్వేషణతో నిరాశ పడకుండా వారికి ఈ పథకం లబ్ధి చేకూరుస్తుందని వివరించారు. ఈ పథకం ద్వారా ప్రతి నిరుద్యోగ వ్యవసాయ పట్టభద్రుడికి వ్యవసాయం, వ్యవసాయ సంబంధిత వ్యాపారం, పరిశ్రమల స్థాపనకు ఇరవై లక్షల రూపాయల వరకు బ్యాంకుల ద్వారా వ్యక్తిగత రుణం మంజూరుకు అవకాశం ఉందని చెప్పారు. సమష్టిగా నిర్వహించే గ్రూపునకు కోటి రూపాయల వరకు లోను మంజూరు చేస్తారని వివరించారు. రుణం పొందిన వారికి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ 30 నుంచి 45 రోజుల పాటు నిపుణులతో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ పట్టభద్రులు స్వీయ శక్తితో ఎదిగేందుకు ఈ రుణ సదుపాయం ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు. వ్యవసాయ సంబంధిత ప్రాజెక్టులను రూపొందించుకుని రుణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎస్.ఆర్.కోటేశ్వరరావు అన్నారు. వర్క్ షాపులో నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి రవి కుమార్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శివకృష్ణ పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

మార్టూరు: మండలంలోని కోలలపూడి లో ఓ వివాహిత(22) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. వివరాలు.. గ్రామానికి చెందిన ఓ మహిళ స్థానికంగా కోళ్ల ఫారం నిర్వహిస్తూ ఉంటోంది. ఉదయం ఆమె కుమార్తె ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్కు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది. వెంటనే ఆమె తల్లి స్థానికుల సహకారంతో కిందకి దించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు గుర్తించారు. అద్దంకి సమీపంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడితో సుమారు నాలుగు నెలల క్రితం ఈ యువతికి వివాహం అయింది. శనివారం భార్యను కాపురానికి తీసుకురావడానికి భర్త కోలలపూడి రావలసి ఉండగా ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది. మృతురాలిని ఉదయమే అత్తంటి గ్రామం తీసుకెళ్లడంతో పూర్తి వివరాలు తెలియరాలేదు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



మాతంగి వరరాజాబాబు (ఫైల్)

కొల్లూరు: పంట పొలానికి నీరు పెట్టుకునేందుకు వెళ్లిన రైతు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఘటన మండలంలోని చినపులివర్రులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం.. గ్రామానికి చెందిన మాతంగి వరరాజాబాబు(59) మొక్కజొన్న పంటకు నీరు పెట్టేందుకు శనివారం మధ్యాహ్నం పొలం వెళ్లాడు. విద్యుత్ మోటారు ఆన్‌చేశాడు. మోటారు నుంచి విద్యుత్ ప్రసరించడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే పడిపోయి ప్రాణాలు కోల్పోయాడు. కొంత సమయానికి సమీపంలోని పొలాలకు చెందిన రైతులు వరరాజాబాబు పడిపోయి ఉండటాన్ని గమనించి, విద్యుత్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. మృతుడు బంధువులు, విద్యుత్‌శాఖ ఏఈ కె.సుధాకర్‌బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.ఏడుకొండలు తెలిపారు.

మహిళపై దాడికి పాల్పడిన నిందితుడి అరెస్ట్

వేమూరు: మహిళపై దాడి చేసిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రవికృష్ణ శనివారం తెలిపారు. వివరాలు.. మండలంలోని జంపని గ్రామానికి చెందిన ఏటుకూరి భాగ్యలక్ష్మిపై వడ్రంగి ఉల్లితో దాడి చేసిన కేసులో వై.ప్రభాకర్‌ను అరెస్ట్ చేసి తెనాలి కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. న్యాయమూర్తి నిందితుడికి 28 రోజులు రిమాండ్ విధించగా రేపల్లె సబ్ జైలుకు తరలించినట్లు ఎస్ఐ వివరించారు.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

మిడ్ కార్పొరేట్ బ్రాంచి - గుంటూరు
డి.నెం.10-1-1, 2వ ఫ్లోర్, 1వ లైను, సాంబశివపేట, నాజ్ సెంటర్, గుంటూరు-522001. ఫోన్: 0863-2222612 / 2222613, Email: MCB.GUNTUR@indianbank.co.in

APPENDIX-IV-A [See Provision to rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఋణగ్రహీత: 1) మెసర్స్ అజంతా స్పిన్‌టెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత కమ్ తనఖాదారు), 2) శ్రీ ఇప్పల శ్రీకాంత్ రెడ్డి (మేనేజింగ్ డైరెక్టర్ కమ్ గ్యారంటార్), 3) శ్రీ ఇప్పల ధన రెడ్డి (డైరెక్టర్ కమ్ తనఖాదారు కమ్ హామీదారు), 4) శ్రీ దేవగిరి నారపరెడ్డి (డైరెక్టర్ కమ్ తనఖాదారు కమ్ హామీదారు), 5) శ్రీ చిల్రా కృష్ణారెడ్డి (డైరెక్టర్ కమ్ తనఖాదారు కమ్ హామీదారు), 6) శ్రీ ఇప్పల శశికాంత్ రెడ్డి (హామీదారు), 7) శ్రీమతి ఇప్పల పిచ్చమ్మ (తనఖాదారు కమ్ హామీదారు), 8) శ్రీమతి చిల్రా శిరీష (తనఖాదారు కమ్ హామీదారు) ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, MCB గుంటూరు బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, 05.02.2025 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయిసొమ్ము రూ.38,13,88,076/- (అక్షరాల ముప్పై ఎనిమిది కోట్ల పదమూడు లక్షల ఎనభైఎనిమిది వేల డెబ్బై ఆరు రూపాయలు) ను మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటార్) MCB గుంటూరు బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు మరియు సదరు ఆస్తిని ది.26.03.2025 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని ఋణగ్రహీత(లు), హామీదారు(లు), డైరెక్టర్(లు), తనఖాదారు(లు) కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి:

ఆస్తి నెం.01 యొక్క పూర్తి వివరములు

ఐటమ్ నెం.01: కాకాని గ్రామపంచాయతీ & గ్రామము, డి.నెం.520 నందు య॥ 4.62 సెంట్లలో య॥ 1.00 సెంట్లు, డి.నెం.521 నందు య॥ 1.82 సెంట్లు (పూరా), డి.నెం.522/A2 నందు య॥ 7.68 సెంట్లలో య॥ 3.32 సెంట్లు, డి.నెం.522/B నందు య॥ 6.10 సెంట్లు (పూరా), డి.నెం.560 నందు య॥ 2.08 సెంట్లలో య॥ 0.19 సెంట్లు వెరశి మొత్తము మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల య॥ 12.23 సెంట్లు విస్తీర్ణము మరియు అందలి భవనములకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కుందేటి వెంకటస్వామి, నాగబండి వెంకట సుబ్బయ్య, నాగభీరు వెంకయ్య, నాగబండి జగన్నాధం మొ॥ స్థలము లిమిట్; **దక్షిణం:** వల్లగుంట్ల పెద్దన్న మొ॥ స్థలము లిమిట్; **పడమర:** కుంపటియేలియా, చెరుకూరి సుబ్బయ్య మాలపాటి వెంకయ్య యొ॥ స్థలము లిమిట్; **ఉత్తరం:** మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన స్థలము.

ఐటమ్ నెం.02: నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట సబ్ జిల్లా, కాకాని గ్రామపంచాయతీ & గ్రామము యొక్క ఏరియా, డి.నెం.520 నందు య॥ 4.62 సెంట్లలో **మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల** య॥ 1.16 సెంట్లు లేదా 0.4693 హెక్టార్స్ విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన స్థలము; **దక్షిణం:** మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన స్థలము; **పడమర:** మాలపాటి మస్తానమ్మకు చెందిన స్థలము; **ఉత్తరం:** మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన స్థలము.

ఐటమ్ నెం.03: నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట సబ్ జిల్లా, కాకాని గ్రామపంచాయతీ & గ్రామము యొక్క ఏరియా, డి.నెం.522/B నందు య॥ 6.10 సెంట్లలో య॥ 0.66 సెంట్లు, డి.నెం.560 నందు య॥ 2.08 సెంట్లు, డి.నెం.521 నందు య॥ 1.82 సెంట్లు లో య॥ 0.60 సెంట్లు వెరశి మొత్తము య॥ 3.34 సెంట్లలో ఉత్తరంవైపు **మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల** య॥ 1.67 సెంట్లు లేదా 0.6756 హెక్టార్స్ విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** రోడ్డు లిమిట్; **దక్షిణం:** చిల్రా కృష్ణారెడ్డికి చెందిన స్థలము లిమిట్; **పడమర:** చిల్రా కృష్ణారెడ్డికి చెందిన స్థలము లిమిట్; **ఉత్తరం:** రోడ్డు.

ఐటమ్ నెం.04: నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట సబ్ జిల్లా, కాకాని గ్రామపంచాయతీ & గ్రామము యొక్క ఏరియా, డి.నెం.523 నందు య॥ 2.18 సెంట్లలో **మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల** య॥ 1.10 సెంట్లు లేదా 0.4450 హెక్టార్స్ విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** డొంక రోడ్డు; **దక్షిణం:** కాకాని మోహనరావుకు చెందిన స్థలము; **పడమర:** మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కి చెందిన స్థలము; **ఉత్తరం:** డొంక రోడ్డు.

ఐటమ్ నెం.05: నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట సబ్ జిల్లా, కాకాని గ్రామపంచాయతీ & గ్రామము యొక్క ఏరియా, డి.నెం.524/A1 నందు **మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల** య॥ 2.38 సెంట్లు లేదా 0.9629 హెక్టార్స్ విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మిన్నెకల్లు డొంక; **దక్షిణం:** గంజనబోయిన కృష్ణకు చెందిన స్థలము మొ॥; **పడమర:** మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కి చెందిన స్థలము; **ఉత్తరం:** కాకాని మోహనరావుకు చెందిన స్థలము.

ఐటమ్ నెం.06: మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన తనఖావుంచిన ప్లాంట్ & మెషినరీ, స్పేర్స్ మరియు ఇతర ఆస్తులు ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్‌తో కలుపుకొని, ఎక్కడైనా (ఇప్పటికేవున్న & భవిష్యత్తులో). **ఫ్యాక్టరీ:** కాకాని గ్రామము (వినుకొండ రోడ్డు), నరసరావుపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601.

గమనిక: పైన పేర్కొన్న ఐటమ్ నెం.1, ఐటమ్ నెం.2, ఐటమ్ నెం.3, ఐటమ్ నెం.4 మరియు ఐటమ్ నెం.5 లోని ఆస్తులు అన్నీ ఒకదానికొకటి ప్రక్కనే ఉన్నందున ఒకే ఆస్తిగా SARFAESI చట్టం క్రింద స్వాధీనం చేసుకోవడమైనది.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవీలేవు
రిజర్వ్ ధర (రూ.)	రూ.44,39,13,500/- (నలభై నాలుగు కోట్ల ముప్పై తొమ్మిది లక్షల పదమూడు వేల ఐదు వందల రూపాయలు) (స్థలము మరియు భవనము రూ.19,71,13,500/- మరియు కొనసాగుతున్న ఆస్తులు ప్లాంట్ మరియు మెషినరీ) రూ.24,68,00,000/-)
బయానా మొత్తం	రూ.4,43,91,350/- (నాలుగు కోట్ల నలభై మూడు లక్షల తొంభై ఒక్క వేల మూడు వందల యాభై రూపాయలు)
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 26.03.2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6091765801A

ఆస్తి నెం.02 యొక్క పూర్తి వివరములు

నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట సబ్ జిల్లా, అంకిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ & గ్రామము, డి.నెం.781 నందు య॥ 9.23 సెంట్లలో **చిల్రా శిరీష పేరునగల** య॥ 0.79¹/₂ సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** సంకటి నరసమ్మకు చెందిన య॥ 1.46¹/₂ సెంట్లు స్థలము; **దక్షిణం:** వణుకూరి నాగ రత్నంకు చెందిన స్థలము; **పడమర:** విప్పుల బ్రహ్మారెడ్డికి చెందిన స్థలము; **ఉత్తరం:** సర్కారు డొంక.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవీలేవు
రిజర్వ్ ధర (రూ.)	రూ.3,21,97,500/- (మూడు కోట్ల ఇరవై ఒక్క లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల రూపాయలు)
బయానా మొత్తం	రూ.32,19,750/- (ముప్పై రెండు లక్షల పంతొమ్మిది వేల ఏడు వందల యాభై రూపాయలు)
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 26.03.2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6091765801B

ఆస్తి నెం.03 యొక్క పూర్తి వివరములు

నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట సబ్ జిల్లా, నరసరావుపేట మునిసిపల్ లిమిట్స్, నరసరావుపేట గ్రామము, డి.నెం.322/1, అసెస్‌మెంట్ నెం.322, పాత వార్డు నెం.3, కొత్త వార్డు నెం.7, బ్లాక్ నెం.2/24, టౌన్ సర్వే నెం.1438 నందు య॥ 4.30 సెంట్లలో **శ్రీ ఇప్పల ధన రెడ్డి, తండ్రి: రాఘవరెడ్డి పేరునగల** 227.77 చ॥గ॥ లేదా 190.4 చ॥మీ॥ విస్తీర్ణము మరియు భవనములకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** నాగసర్పు నారాయణ మొ॥ ఉమ్మడి గోడ లిమిట్ 100 అ॥; **దక్షిణం:** కుంకలగుంట సంగయ్య మొ॥ ఉమ్మడి గోడ లిమిట్ 20 అ॥; **పడమర:** చిలకల వెంకట కోటయ్య భార్య యొక్క ఆస్తి లిమిట్ 100 అ॥ ఉమ్మడి గోడ; **ఉత్తరం:** మునిసిపల్ రోడ్డు, ఈ ఆస్తి గోడ లిమిట్ 21 అ॥.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవీలేవు
రిజర్వ్ ధర (రూ.)	రూ.2,08,62,000/- (రెండు కోట్ల ఎనిమిది లక్షల అరవై రెండు వేల రూపాయలు)
బయానా మొత్తం	రూ.20,86,200/- (ఇరవై లక్షల ఎనభై ఆరు వేల రెండు వందల రూపాయలు)
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 26.03.2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6091765801C

ఆస్తి నెం.04 యొక్క పూర్తి వివరములు

షెడ్యూలు ఆస్తి-ఎ: శ్రీ ఇప్పల ధన రెడ్డి, తండ్రి: రాఘవరెడ్డి పేరునగల అన్ని అనుబంధములు. నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట సబ్ జిల్లా, నరసరావుపేట మునిసిపల్ లిమిట్స్, నరసరావుపేట గ్రామము, ప్రకాష్ నగర్, పాత డి.నెం.351/A, పాత వార్డు నెం.4, కొత్త వార్డు నెం.10, టౌన్ సర్వే నెం.1802/A నందు య॥ 19.93 సెంట్లలో డోర్ నెం.12-3-49 కలిగిన 992.08 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందలి అజంత ఎన్ క్లేవ్ అపార్ట్‌మెంట్ **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** తాళ్ళ ఆదిలక్ష్మి చేత అమ్మిన స్థలము మరియు ఉమ్మడి గోడ లిమిట్ 73.0 అ॥; **దక్షిణం:** మునిసిపల్ బజారు రోడ్డు లిమిట్ 117.9 అ॥; **పడమర:** జి.డి.సి.సి. బ్యాంక్ లిమిట్ సొంత గోడ 80.8 అ॥; **ఉత్తరం:** కటకం వెంకటరామయ్య ఇల్లు, జి.ప్రకాష్‌రావు ఇల్లు, ఈ ఆస్తి సొంత గోడ లిమిట్ 118.3 అ॥. **ఈ హద్దుల మధ్యలోని 992.08 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 31 చ॥గ॥ల స్థలము, 4 చ॥గ॥ కార్ పార్కింగ్ ఏరియా కలుపుకొని.**

షెడ్యూలు ఆస్తి-బి: పైన షెడ్యూలు-ఎ ఆస్తిలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 31 చ॥గ॥ లేదా 26.4 చ॥మీ॥ స్థలము, అజంత ఎన్ క్లేవ్ అపార్ట్‌మెంట్, 5వ అంతస్తులో సౌత్ వెస్ట్ కార్నర్‌లో 1196 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని ఫ్లాట్ నెం.601 మరియు అన్ని ఉమ్మడి మరియు జాయింట్ ఆనుషంగిక హక్కులతో సహా యావదాస్తి ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** లిఫ్ట్ & శూన్యాకాశము; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం:** ఉమ్మడి వరండా, ఫ్లాట్ నెం.602.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవీలేవు
రిజర్వ్ ధర (రూ.)	రూ.36,59,400/- (ముప్పై ఆరు లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు)
బయానా మొత్తం	రూ.3,65,940/- (మూడు లక్షల అరవై ఐదు వేల తొమ్మిది వందల నలభై రూపాయలు)
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 26.03.2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6091765801D

ఆస్తి నెం.05 యొక్క పూర్తి వివరములు

షెడ్యూలు ఆస్తి-ఎ: శ్రీ చిల్రా కృష్ణారెడ్డి, తండ్రి: అంకిరెడ్డి పేరునగల అన్ని అనుబంధములు. నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట సబ్ జిల్లా, నరసరావుపేట మునిసిపల్ లిమిట్స్, ప్రకాష్ నగర్, వెంట్రప్ వివరం, భూమి తనఖా బ్యాంక్ తరువాత, పాత డి.నెం.351/A, పాత వార్డు నెం.4, కొత్త వార్డు నెం.10, పాత అసెస్‌మెంట్ నెం.495, టౌన్ సర్వే నెం.1802/A నందు య॥ 19.93 సెంట్లలో డోర్ నెం.12-3-49 కలిగిన 992.08 చ॥గ॥ లేదా 833.34 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందలి అజంత ఎన్ క్లేవ్ అపార్ట్‌మెంట్ ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** తాళ్ళ ఆదిలక్ష్మి చేత అమ్మిన స్థలము మరియు ఉమ్మడి గోడ లిమిట్ 73.0 అ॥; **దక్షిణం:** మునిసిపల్ బజారు రోడ్డు లిమిట్ 117.9 అ॥; **పడమర:** జి.డి.సి.సి. బ్యాంక్ లిమిట్ సొంత గోడ 80.8 అ॥; **ఉత్తరం:** కటకం వెంకటరామయ్య ఇల్లు, జి.ప్రకాష్‌రావు ఇల్లు, ఈ ఆస్తి సొంత గోడ లిమిట్ 118.3 అ॥. **ఈ హద్దుల మధ్యలోని 992.08 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 35 చ॥గ॥ల స్థలము, 4 చ॥గ॥ కార్ పార్కింగ్ ఏరియా కలుపుకొని.**

షెడ్యూలు ఆస్తి-బి: పైన షెడ్యూలు-ఎ ఆస్తిలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 35 చ॥గ॥ లేదా 29.4 చ॥మీ॥ స్థలము, అజంత ఎన్ క్లేవ్ అపార్ట్‌మెంట్, 5వ అంతస్తులో నార్త్ వెస్ట్ కార్నర్‌లో 1196 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని ఫ్లాట్ నెం.602 మరియు అన్ని ఉమ్మడి మరియు జాయింట్ ఆనుషంగిక హక్కులతో సహా యావదాస్తి ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఉమ్మడి వరండా; **దక్షిణం:** శూన్యాకాశము మరియు ఫ్లాట్ నెం.601; **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం:** శూన్యాకాశము.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవీలేవు
రిజర్వ్ ధర (రూ.)	రూ.36,59,400/- (ముప్పై ఆరు లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు)
బయానా మొత్తం	రూ.3,65,940/- (మూడు లక్షల అరవై ఐదు వేల తొమ్మిది వందల నలభై రూపాయలు)
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 26.03.2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6091765801E

ఆస్తి నెం.06 యొక్క పూర్తి వివరములు

నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్ జిల్లా, ఎడ్లపాడు మండలం, కారచోలు గ్రామపంచాయతీ & గ్రామము, డి.నెం.373/2 నందు **దేవగిరి నారపరెడ్డి పేరునగల** య॥ 0.25 సెంట్లు విస్తీర్ణముగల స్థలము మరియు అందలి భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కళ్ళం సాంబిరెడ్డి యొక్క మిగిలిన స్థలము లిమిట్ 181.5 చ.అ.; **దక్షిణం:** కళ్ళం సాంబిరెడ్డి యొక్క మిగిలిన స్థలము లిమిట్ 60.07 చ.అ.; **పడమర:** కె.శివారెడ్డికి చెందిన స్థలము లిమిట్ 176.02 చ.అ.; **ఉత్తరం:** సర్కారు డొంక లిమిట్ 61.3 చ.అ.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవీలేవు
రిజర్వ్ ధర (రూ.)	రూ.38,66,400/- (ముప్పై ఎనిమిది లక్షల అరవై ఆరు వేల నాలుగు వందల రూపాయలు)
బయానా మొత్తం	రూ.3,86,640/- (మూడు లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల నలభై రూపాయలు)
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 26.03.2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6091765801F

ఆస్తి నెం.07 యొక్క పూర్తి వివరములు

ఐటమ్ నెం.1: నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట సబ్ జిల్లా, నరసరావుపేట మునిసిపల్ పాత వార్డు నెం.3, న్యూ వార్డు నెం.18, పాత సర్వే డి.నెం.226, టి.యస్.నెం.1577, 1578, అసెస్‌మెంట్ నెం.1075, సమీప డోర్ నెం.17-11-91, డి.నెం.228/A నందు య॥ 3.15 సెంట్లలో **శ్రీ ఇప్పల ధన రెడ్డి మరియు ఇప్పల పిచ్చమ్మ పేరునగల** య॥ 0.15¹/₄ సెంట్లు లేదా 750.2 చ॥గ॥ లేదా 627.17 చ॥మీ॥ విస్తీర్ణముగల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 2వ ఐయిటమ్ లిమిట్; **దక్షిణం:** పోలంరెడ్డి బాపిరెడ్డికి చెందిన స్థలము లిమిట్; **పడమర:** గొట్టిపర్తి అప్పారావుకు చెందిన స్థలము లిమిట్; **ఉత్తరం:** చిలకలూరిపేట జనరల్ రోడ్డు.

ఐటమ్ నెం.2: నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట సబ్ జిల్లా, నరసరావుపేట మునిసిపాలిటీ, డి.నెం.264/A నందు య॥ 4.00 సెంట్లలో **శ్రీ ఇప్పల ధన రెడ్డి మరియు ఇప్పల పిచ్చమ్మ పేరునగల** య॥ 0.27 సెంట్లు లేదా 1306.8 చ॥గ॥ లేదా 1092.61 చ॥మీ॥ విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 14అ॥ గోడ బజారు హద్దు; **దక్షిణం:** పోలంరెడ్డి బాపిరెడ్డికి చెందిన స్థలము లిమిట్; **పడమర:** 1వ ఐయిటమ్ లిమిట్; **ఉత్తరం:** చిలకలూరిపేట జనరల్ రోడ్డు.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవీలేవు
రిజర్వ్ ధర (రూ.)	రూ.4,99,85,100/- (నాలుగు కోట్ల తొంభై తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల ఒక వంద రూపాయలు)
బయానా మొత్తం	రూ.49,98,510/- (నలభై తొమ్మిది లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల పది రూపాయలు)
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 26.03.2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6091765801G

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి కాల్ చేయండి: 8291220220. రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com కు మెయిల్ చేయండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ కాంటాక్ట్ నెంబర్ 8291220220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్స్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన వ్యక్తులు: 1) దిలీప్ కుమార్ (అధీకృత అధికారి), ఫోన్: 9455007009, 2) వి.సంతోష్ కుమార్ (బ్రాంచ్ మేనేజర్), ఫోన్: 9666433321.

తేది: 10-02-2025, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

మిడ్ కార్పొరేట్ బ్రాంచి - గుంటూరు
డి.నెం.10-1-1, 2వ ఫ్లోర్, 1వ లైను, సాంబశివపేట, నాజ్ సెంటర్, గుంటూరు-522001. ఫోన్: 0863-2222612 / 2222613, Email: MCB.GUNTUR@indianbank.co.in

APPENDIX-IV-A [See Provision to rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఋణగ్రహీత: 1) మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత/తనఖాదారు), 2) శ్రీ లంకా రఘురామిరెడ్డి (మేనేజింగ్ డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 3) శ్రీమతి లంకా దుర్గాదేవి (డైరెక్టర్ / హామీదారు), 4) శ్రీ పఠాన్ జాఫర్ ఖాన్ (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 5) శ్రీమతి సంకటి శివ పార్వతి (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 6) శ్రీమతి వజ్జాల వీరమ్మ (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 7) శ్రీ సంకటి దినేష్‌రెడ్డి (హామీదారు / తనఖాదారు), 8) శ్రీ సంకటి సుబ్బారెడ్డి (హామీదారు / తనఖాదారు), 9) శ్రీ సంకటి అమర్‌నాథ్‌రెడ్డి (హామీదారు / తనఖాదారు), 10) శ్రీ లంకా ఆదినారాయణరెడ్డి (హామీదారు / తనఖాదారు) ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, MCB గుంటూరు బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, 05.02.2025 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయిసొమ్ము రూ.61,12,67,747/- (అక్షరాల అరవై ఒక్క కోట్ల పన్నెండు లక్షల అరవై ఏడు వేల ఏడు వందల నలభై ఏడు రూపాయలు) ను మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటార్) MCB గుంటూరు బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు మరియు సదరు ఆస్తిని ది.26.03.2025 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని ఋణగ్రహీత(లు), హామీదారు(లు), డైరెక్టర్(లు), తనఖాదారు(లు) కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి:

ఆస్తి యొక్క వివరములు-11

హైదరాబాద్, పంజాగుట్ట, సర్వే నెం.116, మొత్తం ప్రిమిసెస్ నెం.8-2-87/88/89 నందు మొత్తం 506 చ॥గ॥ లేదా 423.23 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 50 చ॥గ॥ లేదా 41.82 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు మొత్తం స్థలములో Separate M.C.H. No.8-2-87 to 89/302 కలిగిన "శ్రీనివాస ప్లాజా" మూడవ అంతస్తులో **యల్.రఘురామిరెడ్డి & యస్.శివపార్వతి & పి జాఫర్ ఖాన్ పేరునగల** 1200 చ.అ. (కామన్ ఏరియా కలుపుకొని) విస్తీర్ణములోని ఫ్లాట్ నెం.302 మరియు కార్ పార్కింగ్ ఏరియాతో సహా యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశము; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** మెట్లు, లిఫ్ట్ & ఫ్లాట్ నెం.301; **ఉత్తరం:** శూన్యాకాశము.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవీలేవు
రిజర్వ్ ధర (రూ.)	రూ.64,04,400/- (అరవై నాలుగు లక్షల నాలుగు వేల నాలుగు వందల రూపాయలు)
బయానా మొత్తం	రూ.6,40,440/- (ఆరు లక్షల నలభై వేల నాలుగు వందల నలభై రూపాయలు)
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 26.03.2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB705292527K

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి కాల్ చేయండి: 8291220220. రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com కు మెయిల్ చేయండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ కాంటాక్ట్ నెంబర్ 8291220220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్స్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన వ్యక్తులు: 1) దిలీప్ కుమార్ (అధీకృత అధికారి), ఫోన్: 9455007009, 2) వి.సంతోష్ కుమార్ (బ్రాంచ్ మేనేజర్), ఫోన్: 9666433321.

తేది: 15-02-2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

మిడ్ కార్పొరేట్ బ్రాంచి - గుంటూరు
డి.నెం.10-1-1, 2వ ఫ్లోర్, 1వ లైను, సాంబశివపేట, నాజ్ సెంటర్, గుంటూరు-522001. ఫోన్: 0863-2222612 / 2222613, Email: MCB.GUNTUR@indianbank.co.in

APPENDIX-IV-A [See Provision to rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఋణగ్రహీత: 1) మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత/తనఖాదారు), 2) శ్రీ లంకా రఘురామిరెడ్డి (మేనేజింగ్ డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 3) శ్రీమతి లంకా దుర్గాదేవి (డైరెక్టర్ / హామీదారు), 4) శ్రీ పఠాన్ జాఫర్ ఖాన్ (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 5) శ్రీమతి సంకటి శివ పార్వతి (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 6) శ్రీమతి వజ్జాల వీరమ్మ (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 7) శ్రీ సంకటి దినేష్‌రెడ్డి (హామీదారు / తనఖాదారు), 8) శ్రీ సంకటి సుబ్బారెడ్డి (హామీదారు / తనఖాదారు), 9) శ్రీ సంకటి అమర్‌నాథ్‌రెడ్డి (హామీదారు / తనఖాదారు), 10) శ్రీ లంకా ఆదినారాయణరెడ్డి (హామీదారు / తనఖాదారు) ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, MCB గుంటూరు బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, 05.02.2025 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయిసొమ్ము రూ.61,12,67,747/- (అక్షరాల అరవై ఒక్క కోట్ల పన్నెండు లక్షల అరవై ఏడు వేల ఏడు వందల నలభై ఏడు రూపాయలు) ను మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటార్) MCB గుంటూరు బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు మరియు సదరు ఆస్తిని ది.26.03.2025 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని ఋణగ్రహీత(లు), హామీదారు(లు), డైరెక్టర్(లు), తనఖాదారు(లు) కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి:

ఆస్తి యొక్క వివరములు-10

ఐటమ్ నెం.01: అనంతపురం జిల్లా, ఉరవకొండ సబ్-జిల్లా, చిన్నహోతూరు రెవెన్యూ గ్రామము, సర్వే నెం.13-5 నందు య॥ 4.50 సెంట్లలో **మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల** య॥ 2.60 సెంట్లు స్థలము లేదా 12100 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు విండ్ మిల్, ప్లాంట్ మరియు మెషినరీ ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** సర్వే నెం.13-5 లోని మిగిలిన స్థలము; **దక్షిణం:** సర్వే నెం.13 లోని స్థలము; **పడమర:** బాబల గ్రామము యొక్క సర్వే నెం.453 లోని స్థలము; **ఉత్తరం:** సర్వే నెం.13-5 లోని మిగిలిన స్థలము.

ఐటమ్ నెం.02: అనంతపురం జిల్లా, ఉరవకొండ సబ్-జిల్లా, చిన్నహోతూరు నందు మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన తనఖావుంచిన విండ్ మిల్ ప్లాంట్ & మెషినరీ, స్పేర్స్ మరియు ఇతర ఆస్తులు ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్‌తో కలుపుకొని, ఎక్కడైనా (ఇప్పటికేవున్న & భవిష్యత్తులో).

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవీలేవు
రిజర్వ్ ధర (రూ.)	రూ.8,26,00,000/- (ఎనిమిది కోట్ల ఇరవై ఆరు లక్షల రూపాయలు) (విండ్ మిల్ స్థలము మరియు అందలి నిర్మాణము రూ.54,00,000/- మరియు కొనసాగుతున్న ఆస్తులు విండ్ మిల్ ప్లాంట్ మరియు మెషినరీ) రూ.7,72,00,000/-)
బయానా మొత్తం	రూ.82,60,000/- (ఎనభై రెండు లక్షల అరవై వేల రూపాయలు)
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 26.03.2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB705292527J

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి కాల్ చేయండి: 8291220220. రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com కు మెయిల్ చేయండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ కాంటాక్ట్ నెంబర్ 8291220220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్స్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన వ్యక్తులు: 1) దిలీప్ కుమార్ (అధీకృత అధికారి), ఫోన్: 9455007009, 2) వి.సంతోష్ కుమార్ (బ్రాంచ్ మేనేజర్), ఫోన్: 9666433321.

తేది: 12-02-2025, ప్రదేశం: అనంతపురం — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్
